ప్రజాశక్తి
మంగళవారం 3 జనవరి 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు

కొనసాగుతున్న పోలీసు విచారణ

- ఉయ్యూరు శ్రీనివాసరావు అరెస్టు
- అర్ధరాత్రివేళ న్యాయమూర్తి ఎదుటకు
- పలువురు టిడిపి నాయకులపైనా కేసు
- బాధితులకు టిడిపి, వైసిపి నేతల పరామర్శ
- అంత్యక్రియల్లో పాల్గొన్న టిడిపి నాయకులు రవీంద్ర, ప్రభాకర్



అంత్యక్రియల్లో పాడెను మోస్తున్న టిడిపి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వికాస్ నగర్‌లో జనతా వస్త్రాలు, సంక్రాంతి కానుకల పంపిణీలో ఆదివారం సాయంత్రం జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. కానుకలను పంపిణీ చేసిన ఉయ్యూరు ఫౌండేషన్ అధినేత ఉయ్యూరు శ్రీనివాసరావును పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వైద్య పరీక్షలు అనంతరం ఆయన్ను సోమవారం అర్ధరాత్రి న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. తొక్కిసలాటకు కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. క్యూలైన్‌లో ఏర్పాట్లలోనే పెద్ద పొరపాటు జరిగిందని గుర్తించారు. సభ కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీ వద్ద లారీల ద్వారా కానుకలను అందించాలని తీసుకున్న నిర్ణయమే ఈ తొక్కిసలాటకు దారితీసినట్లు గుర్తించారు. తొక్కిసలాటపై దర్యాప్తు చేస్తున్న దక్షిణ మండల జెస్పీ ప్రశాంతి సోమవారం బాధితుల కుటుంబాల నుంచి వివరాలు సేకరించారు. ఒకరి తర్వాత మరొకరికి కానుకలను అందజేసేలా క్యూలైన్లను ఏర్పాటు చేయకుండా గ్యాలరీలో ఉన్న మహిళలందరికీ ఒకేసారి కానుకలు అందజేయడం వల్ల తొక్కిసలాట జరిగిందని బాధితులు చెప్పారు. కానుకలు పరిమితంగా ఉన్నాయని, మిగిలిన వారికి తరువాత అందజేస్తామని ప్రకటించడంతో అప్పటికే నాలుగు గంటలుగా వేచిచూస్తున్న మహిళల్లో ఆతృత ఏర్పడి తొక్కిసలాట దారితీసిందనే అభిప్రాయాలను బాధితులు వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు తొలుత అనుమానాస్పద కేసుగా నమోదు చేసినా అనంతరం ప్రమాద ఘటనగా మార్చారు. బాధ్యులుగా ఉయ్యూరు శ్రీనివాసరావుతో పాటు మరికొంతమంది టిడిపి నాయకులను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.

బాధితులకు ఓదార్పు

తొక్కిసలాట ఘటనలో మరణించిన ముగ్గురు మహిళల అంత్యక్రియలకు టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర, టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ హాజరయ్యారు. రమాదేవి అంత్యక్రియలో పాల్గొన్న కోవెలమూడి రవీంద్ర ఆమె పాడెను మోశారు.

2లో

23న విజయవాడకు చేగువేరా వారసులు

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నేడు సన్నాహక సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ

లాటిన్ అమెరికా విప్లవయోధుడు చేగువేరా వారసులు విజయవాడ వస్తున్న సందర్భంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో 3వ తేదీ మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వామపక్ష శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరవ్వాలని కోరారు. విప్లవ యోధుడు చేగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా (ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు), మనుమరాలు ఎస్టేఫన్ గువేరా (అర్థశాస్త్ర ఆచార్యులు) క్యూబా జాతీయ సంఘీభావ కమిటీ ఆహ్వానం మేరకు ఈ నెల 4 నుంచి 26 వరకు భారతదేశంలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈనెల 23న వారు విజయవాడ వస్తున్న సందర్భంగా నిర్వహించే క్యూబా సంఘీభావ సభను జయప్రదం చేసేలా ఆహ్వాన సంఘం ఏర్పాటుకు సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వైసిపి కోసం పొలాలను అమ్ముకున్నాం..

- రూ.కోట్లు ఖర్చు చేసిన తాము ఇప్పుడు నిరాదరణకు గురవుతున్నాం..
- వైసిపి బెల్లంకొండ జెడ్‌పిటిసి, మాజీ ప్రజాప్రతినిధుల ఆవేదన
- జగనన్న ముద్దు.. ఎమ్మెల్యే వద్దు.. అని ఫ్లెక్సీల ఏర్పాటు

8లో

బాబును నమ్ముకుంటే నట్టేట మునగడమే

- గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్
- మృతుల కుటుంబాలు, జిజిహెచ్‌లో క్షతగాత్రులకు పరామర్శ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రజలు నమ్ముకుంటే నట్టేట ముంచుతారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ విమర్శించారు. వికాస్ నగర్‌లో ఆదివారం జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబీకులు, గాయపడి జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని ఆయన సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ప్రాణమంటే టిడిపి అధినేతకు చులకనభావం ఉందని, దుర్మార్గపు ఆలోచన వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణి జరిగితే తనకు సంబంధం లేదని హైదరాబాద్‌లో చెప్పడం బాధ్యారాహిత్యానికి పరాకాష్టన్నారు. బాబును నమ్ముకుంటే నట్టేట మునిగిపోతారనే విషయం టిడిపి శ్రేణులు ఇప్పటికైనా గ్రహించాలన్నారు. చంద్రబాబుకు సంబంధం లేదంటే ఫ్లెక్సీలో ఆయన బొమ్మలు ఎలా పెడతారని ప్రశ్నించారు. ప్రజలకు సహాయం చేయాలనుకునే ప్రవాస భారతీయులు వారి సంస్థల ద్వారా చేయాలని, చంద్రబాబుతో చేయిస్తే ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోయేలా చేస్తాడని అన్నారు. ఇప్పటికైనా బాబు నిజస్వరూపాన్ని తెలుసుకోవాలన్నారు. మంత్రివెంట ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా మాణిక్యవరప్రసాద్, జెడ్‌పి చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బత్తుల దేవానంద్, డిప్యూటీ మేయర్ సజిల, వైసిపి నాయకులు గులాం రసూల్ ఉన్నారు.



జిజిహెచ్‌లో క్షతగాత్రురాలితో మాట్లాడుతున్న మంత్రి రమేష్ తదితరులు

8, 9 తేదీల్లో అవాజ్ రాష్ట్ర మహాసభ

జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించే ఆవాజ్ రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎ.చిష్టీ పిలుపునిచ్చారు. ఈ మేరకు పోస్టర్‌ను బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిష్టీ మాట్లాడుతూ మహాసభలో మొదటి రోజు ఉదయం 10.30 గంటలకు స్థానిక పాతగుంటూరు, లాల్‌జాన్‌బాషా షాదిఖానాలో 'భారత రాజ్యాంగం-లౌకికవాద పరిరక్షణ' అంశంపై సదస్సు ఉంటుందని చెప్పారు. సదస్సులో ఏపీ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్, అవాజ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం.ఎ.గఫూర్, ఎమ్మెల్సీ, ఆహ్వాన సంఘం ఛైర్మన్ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్సీ షేక్.సాబ్జి, అవాజ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి.అబ్బాస్, బ్రైట్ హరిజన్స్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ చాంద్‌బాషా తదితరులు పాల్గొంటారని తెలిపారు. మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 300 మంది ప్రతినిధులు హాజరవుతారని, మైనార్టీల అభ్యున్నతి, భద్రత, లౌకికవాద పరిరక్షణ అంశాలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని వివరించారు. మొదటి రోజు సాయంత్రం 6 గంటలకు పొన్నూరు రోడ్డులోని అంజుమాన్ ఇస్లామియా హైస్కూల్ ఆవరణలో దేశభక్తి, మతసామరస్య గేయాలతో ముషాయిరా, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు షేక్.బాషా, నాయకులు షేక్.ఖాసింవలి, ఎం.ఎ.యూసఫ్ రజా, ఎమ్‌డి.జన్నత్, హుస్సేన్, ఇస్మాయిల్‌వలి, ఖాసింషహీద్ పాల్గొన్నారు.



రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



రామాదేవి అంత్యక్రియల్లో కోవెలమూడి రవేంద్ర

కొనసాగుతున్న పోలీసు విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఆసియా, బిబిజాన్ అంత్యక్రియల్లోనూ పాల్గొని ముస్లిముల సంప్రదాయం ప్రకారం తీసుకు వెళుతున్న మందిరాన్ని రవీంద్ర మోసారు. ముగ్గురు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అంత్యక్రియల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పరామర్శించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారినీ ఆయన పరామర్శించి ఓదార్చారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన వారిలో మంత్రి జోగి రమేష్ ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, గుంటూరు మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, డిప్యూటీ మేయర్లు బాలవజ్రబాబు, సజీల, మిర్చి యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం తదితరులున్నారు.

6న కేన్సర్ నిర్ధారణ ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- వినుకొండ



డాక్టర్ గోగినేని తరుణ్

ఈనెల 6వ తేదీన ఉచిత కేన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం స్థానిక బ్రహ్మనాయుడు కల్యాణ మండపం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ వైద్య శిబిరం ఉంటుందన్నారు. డాక్టర్ గోగినేని తరుణ్, (ఎంసిహెచ్) సర్జికల్ (అంకాలజిస్ట్) మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా కేన్సర్ నిర్ధారణ మొబైల్ వ్యాన్ ద్వారా పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్త్రీలకు గర్భాసయ పరీక్ష, రొమ్ము పరీక్ష, పురుషులకు ఉదర పరీక్ష, స్త్రీ పురుషులకు ఊపిరితిత్తుల పరీక్ష(ఎక్స్-రే) ఉచితంగా నిర్వహిస్థారన్నారు. పై లక్షణాలున్న స్త్రీలు, పురుషులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలపారు.

రంగ స్థల నటుడు సుబ్బారావు మృతి

ప్రజాశక్తి-నాదెండ్ల



కాటా సుబ్బారావు

మండలంలోని గణప వరం గ్రామానికి చెందిన రంగ స్థల నటుడు, రచయిత, సినీ దర్శకుడు కుండ బద్దలు సుబ్బారావుగా పేరున్న కాటా సుబ్బారావు (68) సోమవారం మరణించారు. అనుభవం.. అంజూర్ మొదలైన ఐదు కి పైగా నాటికలు రచించగా.. ఐదుకి పైగా సినిమాలు దర్శకత్వ బాధ్యత వహించారు. వీరికి భార్య.. ఇద్దరు కుమారులు రాజేష్, గౌతంలు సినిమా రంగంలో ఉన్నారు.. చిలకలూరిపేట దగ్గర గణపవరంలో నివాసం ఉంటున్న సుబ్బారావు గత దశాబ్ద కాలంగా కిడ్నీ సంబంధిత రుగ్మతతో బాధపడుతున్నారు. సుబ్బారావు అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుబ్బారావు మృతికి స్థానిక కళాకారులు నివాళు లర్పించారు.

నిఘా మాటున..జూదరుల ఆట

- పగలు, రాత్రి తేడాలేకుండా అసాంఘిక కార్యకలపాలు
- పోలీసుల దాడులు జరుగుతున్నా ఆగని వైనం



ఆర్‌హెచ్ స్కూల్ గ్రౌండ్‌లో పట్టపగలే పేకాడుతున్న బృందం



నిమ్మతోటల్లో పేకాట స్థావరాలపై దాడుల్లో రూరల్ పోలీసులు(ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-తెనాలి

పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం, గంజాయి విక్రయం, అలాగే గంజాయి సేవించటం వంటివి నిత్యకృత్యంగా మారుతున్నాయి. వీటికి బానిసలుగా మారిన వారికి పగలూ రాత్రి తేడా ఉండదు. ఎదుటి వారి ఇబ్బందులు అసలే పట్టవు. వారికి తోచింది చేయటమే పనిగా పెట్టుకున్న అసాంఘిక శక్తులు పెచ్చరిల్లి పోతున్నాయి. వారి ఆట కట్టించేందుకు పోలీసులు నిత్య నిఘా ఉంచినా, వారిని ఏమార్చి వ్యసనపరులు తమ ఆటలు సాగిస్తున్నారు. మండల పరిధిలోని రూరల్ గ్రామాల్లో జరుగు తున్న అసాంఘిక కార్యకలాపాల వివరాలిలా ఉన్నాయి.

అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు రూరల్ పోలీసులు నిత్యం నిఘా ఉంచుతున్నారు. ఇటీవలి కాలంలో రూరల్ పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు చేయటం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తున్న సంగతి తెలిసిందే. అలాగే, కోతముక్క స్థావరాలపైనా దాడులు కొనసాగుతున్నాయి. అయితే ఇంకా పోలీసుల కన్ను పడని కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా రూరల్ గ్రామం కొలకలూరులో ఉదయం ఐదు గంటలకే మందు బాబులు వీరంగం మొద లౌతుంది. ప్రధాన కూడలి నుంచి ఎస్సీ కాలనీ, అనుమర్లపూడి వెళ్ళే డొంకరోడ్డు ప్రారంభంలోనే చిన్న వంతెన ఉంది. ఆ వంతెనపైనే అనధికారికంగా బహిరంగ మద్యం విక్రయాలు, మద్యం సేవించటం నిత్యకృత్యంగా మారింది. సమీపంలో మూత పడిన పాఠశాల భవనంలోనూ అష్టాచెమ్మా బృందం బెట్టింగులకు పగలూరాత్రి తేడా ఉండదు. మద్యం విక్రేతలను పలుమార్లు ఎస్ఈబి అధికారులు పట్టుకున్నా, మళ్లీ వారి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయి. మందు బాబుల వీరంగంతో ఉదయాన్నే కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మద్యం మత్తులో జూదరులు

అలాగే, కొలకలూరు-గుంటూరు ఆర్అండ్‌బి రోడ్డు వెంట ఉన్న జెడ్పీహెచ్ఎస్ క్రీడాప్రాంగణంలో రాత్రి వేళ మందుబాబుల వీరంగానికి అడ్డేలేదు. కోనేటిపురంలోని రెసి డెన్షియల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో పేకాట, మద్యం సేవించటం, కోతముక్క, అష్టాచెమ్మా నిర్విఘ్నంగా కొనసాగు తున్నాయి. పాఠశాల క్రీడా ప్రాంగణమన్న కనీస జ్ఞానం కూడా లేకుండా పనులకు వెళ్లే చుట్టుప్రక్కల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇక్కడ గంజాయి విక్రయాలు, దానిని సేవించడం జరుగు తున్నట్టు ఆరోపణలున్నాయి. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మద్యం, గంజాయి మత్తులో జూదరుల అరుపులు, కేకలతో ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. చుట్టు పక్కల వారు గ్రౌండ్‌లోకి వెళ్లేందుకు వీలు లేకుండా ఏదైనా అడ్డంపెడితే, వారితో ఘర్షణ పడిన సందర్భాలు కూడా లేక పోలేదు. ఆయా గ్రామాలపై రూరల్ పోలీసులు దృష్టి సారించి, వ్యవసపరుల ఆగడాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రిజర్వేషన్ కోసం చేస్తున్న దీక్షలు భగ్నం

ప్రజాశక్తి-చిలకలూరిపేట



మాట్లాడుతున్న రాధారంగ మిత్ర మండలి పట్టణాధ్యక్షులు నరసింహారావు

కాపు, తెలగ, బలిజ, సోదరులకు రావాల్సిన 5 శాతం రిజర్వేషన్ కోసం మాజీ మంత్రి హరిరామ జోగయ్య శాంతి యుతంగా చేస్తున్న నిరాహార దీక్షను భగ్నం చేయడం అన్యాయమని రాధా రంగ మిత్ర మండలి పట్టణాధ్యక్షులు ఉయ్యూరు నరసింహారావు అన్నారు. సోమవారం స్థానిక పాటిమీదగల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీక్షను భగ్నం చేయడమే కాకుండా ఆయనను హాస్పిటల్లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ పోరాటం ఆగదని ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గజేంద్ర, ఏడుకొండలు, ఇర్రి రాఘవ, పరమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీరాజ్ కమిషనర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు సోమవారం పంచాయతీరాజ్ కమిషనర్ కోన శశిధర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూచిపూడి మోహనరావు, జిల్లా అధ్యక్షులు జొన్నల పూర్ణచంద్రారెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

పన్నుల భారంతో సామాన్యులు బతికేదెలా ?



మృతులకు నివాళులర్పిస్తున్న ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పన్నుల భారం, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పేద ప్రజలు ఎలా బ్రతుకుతారని మాజీ ఎమ్మెల్యే దూళిపాల నరేంద్ర కుమార్ అన్నారు. సోమవారం పట్టణం లోని 21వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని పన్నుల భారం నిత్యావసర సరుకుల భారం విపరీతంగా పెంచారన్నారు. రాష్ట్ర వైఫల్యాలు తెలియజేస్తూ ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టినట్టు అయన న తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ధూళిపాళ్ల నరేంద్ర పరామర్శ

పొన్నూరు మండలంలో మృతి చెందిన వారి భౌతికాయాన్ని సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సందర్శించి నివాళులర్పించారు. సోమవారం మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. మండలంలోని మునిపల్లె గ్రామ మాజీ సర్పంచ్ నిడుబ్రోలు స్వామి వివేకానంద మృతి చెందడంతో వారి స్వగృహంలో భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. డాక్టర్ ఆలపర్తి చిట్టిబాబు ధర్మపత్ని సత్యభాను, పొన్నూరు పట్టణం 21 వార్డు చెందిన మాగాణి బలరాం తండ్రి మాగాణి వెంకటేశ్వర్లు మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించారు.



గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చిలో ఉపవాస ప్రార్ధనలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చిలో 40 రోజుల ఉపవాస ప్రార్ధన పండుగలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు చర్చి పాస్టర్ దానియేలు పావురాన్ని ఎగురవేసి ఉపవాస ప్రార్ధనలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వీటిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పాముకాటుతో మహిళా కూలి మృతి



క్రీస్తు రాజ్యం

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండలంలోని వరగానికి చెందిన రేగులగడ్డ క్రీస్తు రాజ్యం (40) వ్యవ సాయ కూలీ పనుల నిమిత్తం పొలం వెళ్ళగా పాము కాటుతో మృతి చెందింది. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ఆమె కూలి పనులు చేసు కుంటూ కుటుంబాన్ని పోషిస్తోంది. సోమవారం ఉదయం 11 గంటలకు అన్న పర్రుకు చెందిన వడ్రానపు మోహన్‌రావు పొలంలో పత్తి తీయడానికి వెళ్లింది. ఆమెను నల్ల త్రాచుపాము కరవడంతో అపస్మారకస్థితికి వెళ్ళింది. వెంటనే ఆమెను ఆటోలో పెద నందిపాడు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ యాంటీ వీనం ఇంజక్షన్ ఇచ్చిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబు లెన్స్‌లో తరలించారు. అక్కడ చికిత్స ప్రారం భించేలోపే ఆమె మృతి చెందింది.క్రీస్తు రాజ్యం భర్త సుధాకర్ ముఠాపని చేస్తుంటారు. వారికి డిగ్రీ చదువుకుంటున్న ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ - ఇద్దరు దుర్మరణం



ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

నూతన సంవత్సర వేడుకలలో అప్పటివరకు నవ్వుతూ సరదాగా తిరిగిన ఇద్దరు యువకులు ప్రాణాలు క్షణాల్లో గాల్లో కలి శాయి. యుక్త వయసులో బైక్ పై సరదాగా బయటికి వెళ్దాం అంటూ అతి వేగంగా రైడ్ చేస్తూ ఇద్దరు బైకులు హ్యాండిల్ తగిలి, ఒక్కసారిగా సడన్ బ్రేకులు వేయడంతో యువకులిద్దరూ మృత్యు ఒడిలోకి వెళ్లిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎం టిఎంసి పరిధిలోని కొలనుకొండ, గుండిమెడ గ్రామాలకు చెం దిన గుమ్మలంపాటి ప్రభుదేవా (27) మే రిగ గోపి (26) ఆదివారం రాత్రి నూతన సంవత్సర సందర్భంగా కొలనుకొండ దళితవాడ నుండి రైల్వే గేట్ న వీ ం వ ం లో ఇద్దరు వేర్వేరు బైక్ లపై బయ టకు వెళ్లొద్దామంటూ బయలు దేరారు. కొలనుకొండ గేటు సమీపంలో వీరి వాహనాల హ్యాండిల్స్ ఒకదానికొకటి తగలడంతో వాహనాలు అదుపుతప్పి పడిపోయారు. కొలనుకొండకు చెందిన గుమ్మలం పాటి ప్రభుదేవా అక్కడికక్కడే మృతి చెందాడు.

మరో ద్విచక్ర వాహనంపై ఉన్న మేరిగ గోపి తలకు తీవ్ర గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ఇది గమ నించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విజయ వాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గోపి చికిత్స పొందుతూ గోపి మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసినట్లు తాడేపల్లి రూరల్ ఎస్సై నారాయణ సోమవారం తెలిపారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 28,857
మిర్చి ఎగుమతి	: 27,499
మిర్చి నిల్వ	: 9,994

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,600 - 26,500
నెం.5	15,000- 23,000
273	10,700 - 22,500
341	13,000 - 24,000
4884	17,500 - 21,500
సూపర్ 10	18,000 - 20,000
నాన్ ఎసి	
తేజ	9,000 - 22,500
బడిగి	11,000 - 26,000
దేవనూరు డీలక్స్	13,000- 25,000
తాలుకాయలు	4,500 - 13,000
ఎసి	
334	20,000 - 26,300
తేజ	8,000 - 21,800
బడిగి	19,000 - 19,000
తాలుకాయలు	5,000 - 11,200

నూతన సంవత్సర వేడుకల్లో స్పర్ధలు

ప్రజాశక్తి-దుగ్గిరాల



రాస్తారోకో చేస్తున్న స్థానికులు

మండలంలోని ఈమనిలో నూతన సంవత్సర వేడుకలు కక్షలకు దారితీశాయి. .31వ తేదీ శనివారం రాత్రి గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న వంగవీటి మోహన రంగ విగ్రహం వద్ద ఉన్న ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారు. ఒకటవ తేదీ ఆదివారం రాత్రి అదే సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం ముఖంపై సోడాబుడ్డితో కొట్టగా విగ్రహం పెదవి మీద ఉన్న రంగు పోయింది. సోడాబుడ్డి పెంకులు విగ్రహం వద్ద పడి ఉన్నాయి. ఇది గ్రహించిన ఎస్సీల్లోని ఒక సామాజిక తరగతికి చెందిన వారు విగ్రహం ముందు రోడ్ పై బైఠాయించారు. అనంతరం అక్కడి నుండి దుగ్గిరాల వచ్చి తెనాలి విజయ వాడ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్డుపై రాస్తా రోకో నిర్వహించడంతో కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ నిలిచిపోయింది. మంగళగిరి రూరల్ సిఐ భూషణం ఆందోళన కారులతో చర్చించారు. కేసు పెట్టండి దోషులను గుర్తించి శిక్షిస్తామని సలహానివ్వడంతో ఆందోళన విరమించి కేసు పెట్టేందుకు దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌కు తరలి వచ్చారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొనిగల ప్రదీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈమని గ్రామానికి చెందిన ఎస్సీలు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అచ్చంపేట: మండల ప్రజలకు తహశీల్దార్ కె.పద్మాదేవి నూతన సంవత్సరం, ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు సోమవారం తెలిపారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో నూతన కేలండర్, డైరీలను తహశీల్దార్, ఎంపిడిఒ,ఎంఈఓ చేతుల మీదగా మండల స్థాయి అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.గంగయ్య, వీరవాసు పి.వెంకటేశ్వర్లు, భానుమూర్తి, యు.నరసింహారావు, వీర్రాజు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు



చీరలు, దుప్పట్లు పంపిణి

ప్రజాశక్తి-అచ్చంపేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మహిమ రాజు మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లను సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిర్వా హకులు చిలక డేవిడ్ మాట్లాడుతూ పేదలకు, బడుగు, బలహీన వర్గాల వారికి తన వంతు సహాయంగా స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి దుప్పట్లు, చీరలు వంటివి పంపిణీ చేయడం, భోజనాలు పెడుతున్నామన్నారు. ఇందులో భాగంగా పెదపాలెంలో ఈ కార్యక్రమం డేవిడ్ పాస్టర్ అధ్యక్షతనలో జరిగిందన్నారు. చంటి బిడ్డలకు దుప్పట్లు, వితంతువులకు దుప్పట్లతో పాటు చీరలు పంచినట్లు చెప్పారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మండల కన్వీనర్ సందపోగు అశోక్ మాట్లాడుతూ చిన్నపిల్లలు, వృద్ధులు, వితంతువులను ఆదుకోవడం అందరి బాధ్యత అని, పిల్ల లందరూ బడికి వెళ్లాలని సూచించారు.

వేధింపుల తాళలేక ఆత్మహత్య

ప్రజాశక్తి-పెదకూరపాడు: నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెంది షేక్ ఫాతిమా(20) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్న ట్లు ఆమె తల్లి షేక్ సైదాబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట శివ కృష్ణ సోమవారం తెలిపారు. భర్త, అత్త పెట్టే వేధింపులు తట్టు కోలేక ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరి వేసుకుందని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామన్నారు.

పట్టుబడ్డ వాహనానికి 6న వేలం

ప్రజాశక్తి-నకరికల్లు: నాటు సారా కేసులో పట్టుబడిన ద్విచక్ర వాహనానికి వేలం ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఎస్సై సురేష్ సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 20 21వ సంవత్సరంలో నాటు సారా కేసులో దొరికిన స్ప్లెండర్ ద్విచక్ర వాహనాన్ని ఈ నెల 6న పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం పాట వేస్తున్నామన్నారు. పాల్గొన దలచిన వారు ఉద యం 10 గంటల లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



మంత్రికి వినతిపత్రం ఇచ్చి సమస్య చెబుతున్న స్థానికులు

సర్వీసు రోడ్డు సమస్యపై మంత్రికి వినతి

ప్రజాశక్తి - యడ్లపాడు

హైవే సర్వీసు రోడ్డు సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజినికి మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామస్తులు విన్నవించారు. ఈ మేరకు స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రిని నూతలపాటి కాళిదాసు, జరుగుల శంకర్రావు కలిసి సమస్యను వివరించారు. గతంలో హైవే అథారిటీ గ్రామ పరిధిలో ఆరులైన్ల రహదారుల విస్తరణలో భాగంగా రెండు వైపులా 400 మీటర్ల చొప్పున సర్వీసు మార్గాన్ని వివిధ కారణాలతో పూర్తి చేయలేదన్నారు. దీంతో హైవేపైకి పాదాచారులు, పశువులు రావాల్సి వస్తున్నందున, ప్రమాదాలు జరిగే అస్కారం ఉందని చెప్పారు. హైవేపై ప్రయాణిస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందాడని, పశువులూ ప్రమాదాల బారిన పడుతున్నాయని వివరించారు.



కేలండర్ ఆవిష్కరణలో ఎంపిపి, ఎంఇఒ, నాయకులు

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

యుటిఎఫ్ డైరీ, కేలండర్‌ను ఎంపిపి బెల్లంకొండ మీరయ్య, ఎంఇఒ ప్రసాదరావు సోమవారం ఆవిష్కరించారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి చిర్రా శ్రీనివాస్‌రెడ్డి, బెల్లంకొండ శివశంకరరావు, శీలంనేని సాంబశివరావు, షేక్ హషం పాల్గొన్నారు.

మాచర్ల ఎంవిఐగా శేషురెడ్డి



ప్రజాశక్తి - మాచర్ల : మోటారు వాహనాల కార్యాలయం అధికారిగా డి.శేషురెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఒంగోలులో పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఓవర్ లోడింగ్‌తో వాహనాలు నడపవద్దన్నారు. వాహన ధ్రువపత్రాలన్నీ ఉన్నవారే వాహనాలను నడపాలని చెప్పారు. ప్రమాద రహితంగా ఉండేలా డ్రైవర్లు విధులు నిర్వహించాలన్నారు. చట్టపరిధి దాటి వ్యవహరించే వాహనదారులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూలు చేస్తామన్నారు.

9న ప్రధానమంత్రి నేషనల్ అంప్రటీస్ జాబ్ మేళా

ప్రజాశక్తి - మాచర్ల : స్థానిక ప్రభుత్వ ఆర్‌ఐటిఐ కాలేజీలో ఈ నెల 9వ తేదీన ప్రధానమంత్రి నేషనల్ అంప్రటీస్ జాబ్ మేళాను నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ సిహెచ్‌ఎన్‌వి ప్రసాద్‌బాబు సోమవారం తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే మేళాకు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అర్హులను ఎంపిక చేస్తారని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో అన్ని ట్రేడ్స్‌లకు చెందిన శిక్షణ తీసుకున్న వారు తమ సర్టిఫికెట్లు ఒరిజనల్, జిరాక్స్‌లతోపాటు పాస్‌పోర్టు ఫొటోతో జాబ్‌మేళాకు హాజరవ్వాలని సూచించారు.

ఫిర్యాదులు మళ్లీమళ్లీ రాకుండా పరిష్కారం

అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్‌పి బిందుమాధవ్ ఆదేశం - స్పందనలో ఫిర్యాదుల స్వీకరణ



అర్జీలు స్వీకరిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్



సమస్యలు వింటున్న ఎస్‌పి బిందుమాధవ్



ప్రజాశక్తి - నరసరావుపేట

స్పందనలో ఒకసారి అర్జీ ఇచ్చినవారు మళ్లీమళ్లీ అదే ఫిర్యాదుతో వచ్చే పని లేకుండా పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ బిందుమాధవ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందన హాలు, జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో అర్జిదార్ల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ స్పందనలో 108 మంది అర్జీలిచ్చారు.



నిబంధనలు మీరి అసైన్డ్ భూమి తీసుకున్నారు

అసైన్డ్ భూమిలో మైనింగ్ గ్రానైట్ క్వారీల ఎన్‌ఓసి రద్దు చేసి తమకు బీఫారం పట్టాలివ్వాలని, భూముల రీసర్వే చేపట్టాలని చిలకలూరిపేట మండలం మురికిపూడి రైతులు కోరారు. ఈ మేరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు అర్జీనిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ దళితులకు, పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను చట్టానికి వ్యతిరేకంగా కబ్జా చేస్తున్నారని, రెండేళ్లుగా యడవల్లి పోరాటం చేస్తున్నామని చెప్పారు. తాజాగా మురికిపూడి రైతులకూ అన్యాయం చేస్తున్నారని తెలిపారు. మురికిపూడి భూముల్లో అనేక కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయని, పేదలకు డీకే, బి ఫారం ఇచ్చిన భూముల్లో మైనింగ్ కోసం నిబంధనలకు వ్యతిరేకంగా ఎన్‌ఒసి ఇచ్చారని తెలిపారు. ఇది ఇచ్చిన తహశీల్దార్ సుజాతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను వారి భూముల్లోకే వెళ్లనీయకుండా ఫెన్సింగ్ వేశారని చెప్పారు. ఆ భూములను తప్పనిసరిగా తీసుకోవాల్సి వస్తే 2013 భూసేకరణ చట్టం ప్రకారం కమిటీ వేసి, గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాల్సి ఉందని, రైతుల అంగీకారం మేరకు సరైన పరిహారం ద్వారా తీసుకోవాలని చెప్పారు. అయితే ఇవేమీ లేకుండా ఎక్కడో ఉన్న రాయలసీమ పెద్దలకు ఈ భూములను కట్టబెట్టాలని చూస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా పోరాడతామని చెప్పారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుంటూరు విజయ్ కుమార్, కె.రామారావు, పి.వెంకటేశ్వర్లు, జి.రవిబాబు రైతులు ఆదిబాబు, శివరామకృష్ణ, పున్నారావు, రంజిత్, ఏసురాజు, రత్నరాజు, ఏసుపాదం పాల్గొన్నారు.

పెత్తందార్లను ఇంకా అరెస్టు చేయలేదు

అమరావతి మండలం అత్తలూరుకు చెందిన దళిత మహిళా సర్పంచ్ బంకా సరోజిని కులం పేరుతో దూషించి విధులకు ఆటంకం కలిగించిన వారిని అరెస్టు చేయాలని, కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, బాధిత సర్పంచ్ సరోజిని కోరారు. సర్పంచ్



ఘటనలో పెత్తందారు సామాజిక తరగతికి చెందిన మదమంచి సతీష్, సింగమనేని నర్సయ్య, పంచాయతీ మాజీ కార్యదర్శి బిక్కి సుధాకర్, స్వీపర్ వెంకటకృష్ణపై రెండు నెలల కిందటే కేసు నమోదైనా ఇంకా అరెస్టు చేయలేదని తెలిపారు. నిందితులకు రాజకీయ అండదండలు ఉన్నాయని, తమను ఎవరూ ఏం చేయలేరంటూ అవహేళనగా మాట్లాడుతున్నారని చెప్పారు. పైగా బాధిత మహిళా సర్పంచ్‌నూ బెదిరిస్తున్నారని వివరించారు.

కాల్వలు, వాగులు ఆక్రమించి వెంచర్లు

పల్నాడు జిల్లాలో సుమారు 3 వేలకు పైగా వెంచర్లు పొలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏర్పాటు చేశారని, ఈ క్రమంలో కాల్వలు, వాగులు, ఆర్‌ఎంపి స్థలాలు, పైపులైన్లు, గ్యాస్ పైప్ లైన్లను ఆక్రమించారని పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎల్టీ నగర్ వెంచర్‌లో మూడు పంట కాల్వలు ఆక్రమణకు గురైనట్లు ఎన్‌ఎస్‌పి అధికారులు చెబుతున్నారని, ములకలూరు సమీపంలో విజయలక్ష్మి, వేద, మెడోస్, వెంచర్ల వారు ఆర్.అండ్.బి రోడ్డు స్థలం, పంట కాల్వలు, వాగులు ఆక్రమించారని, భ్రమర టౌన్‌షిప్ వెంచర్ చీకటిగలపాలెం మేజర్ కాల్వ నుండి వచ్చే పంట కాల్వను ఆక్రమించిందని వివరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఎల్టి నగర్, విజయలక్ష్మి, వేద, మెడోస్, భ్రమర, హస్తినాపురం టౌన్‌షిప్ వెంచర్లపై నలుగురు అధికారులతో కమిటీని నియమించి సమగ్ర విచారణ చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పిడిఎం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, నాయకులు అబ్రహం లింకన్, ప్రసన్నకుమార్, చిన్న, ఎన్.రామారావు, మస్తాన్‌వలి పాల్గొన్నారు.



లైంగిక దాడి చేసిన ఉపాధ్యాయునిపై ఫిర్యాదు

మాచర్ల ఏడో మైలు అడ్డరోడ్డు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని కొన్ని నెలల కిందట లైంగిక దాడి చేసిన ఉపాధ్యాయుడు యద్దనపూడి శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు ఫిర్యాదు చేశాయి. ప్రజా సంఘాల నాయకులు అబ్రహం లింకన్ మాట్లాడుతూ లైంగిక దాడిపై మాచర్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదు చేశారని, అట్రాసిటీ కేసుకూడా పెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. దీనిపై చర్యలు తీసుకోవడంతోపాటు బాధిత కుటుంబానికి ఎకరం పొలం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జి.రామకృష్ణ, రామారావు, మస్తాన్‌వలి, చిన్న, కృష్ణ పాల్గొన్నారు.

డబ్బులు తీసుకున్న వ్యాపారి తిరిగివ్వడం లేదు

తమ వద్ద అప్పులు తీసుకున్న ఎరువుల వ్యాపారి చివరికి మొహం చాటేశాడని గురజాల మండలం పల్లె గుంతకు చెందిన రైతులు సాగి గోపాల్, యర్రంశెట్టి శ్రీనివాసరావు, వేముల సైదేశ్వరరావు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు గ్రామంలోనే ఎరువుల దుకాణం నిర్వహిస్తున్నాడని, మావద్ద డబ్బు తీసుకున్న అతను వాటినింకా చెల్లించలేదని, పైగా ఫోన్ చేస్తున్నా స్పందించడం లేదని, వారి కుటుంబీకులను అడిగితే వాటితో తమకు సంబంధం లేదంటూన్నారని, పైగా ఇంటికి వస్తే కేసులు పెడతామంటూ అతని భార్య బెదిరిస్తోందని వాపోయారు. వడ్డీ సహా తమకు రూ.10 లక్షల వరకూ రావాలని, వాటిని ఇప్పించాలని కోరారు.

పింఛను తీసేస్తే చంపుతానని బెదిరింపులు



తన పింఛనును తొలగిస్తే చంపుతానంటూ తనను బెదిరిస్తున్నాడని రాజుపాలెం మండల కేంద్రానికి చెందిన లంకా వీరయ్య ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన నర్సరీ కమీషన్ ఏజెంట్ శవల నాగాంజనేయులు వికలాంగుడు కాకున్నా సదరం ధ్రువపత్రం పుట్టించుకుని పింఛను పొందుతున్నాడని, దీనిపై తాను ఫిర్యాదు చేశాననే కోపంతో బెదిరిస్తున్నాడని తెలిపాడు.

కుటుంబం నుండి ప్రాణహాని



తన భార్య, చిన్న కుమారుడు, బావమరిది నుండి తనకు ప్రాణహాని ఉందని సత్తెనపల్లి మండలం నందిగామకు చెందిన సయ్యద్ రఫీ ఫిర్యాదు చేశారు. పెద్దకుమారుడు ఆత్మహత్యపై తనకు అనుమానంగా ఉందన్నారు. తాను భార్యతో నాలుగేళ్లుగా విడిగా ఉంటున్నా విడాకులివ్వడం లేదని, అక్రమ కేసులు పెట్టి భార్య, బావమరిది వేధిస్తున్నారని చెప్పారు. వివాదాల పరిష్కారానికి పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకున్నామని, 2 సెంట్ల స్థలం, నగదునూ వారికే ఇచ్చి తాను కూలి పనులు చేసుకుంటున్నానని, అయినా వారి నుండి వేధింపులు ఆగడం లేదని వాపోయాడు.

ఆఖరి చూపూ చూడనివ్వలేదు



తన తండ్రి షేక్ మహబూబ్ అక్బర్ పాత గుంటూరు పోలీస్‌స్టేషన్లో ఎఎస్ఐగా పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందాడని, తండ్రికి రెండో భార్య కుమారుడినైన తన పట్ల వివక్ష వల్ల తండ్రిని ఆఖరి చూపు కూడా చూడనివ్వలేదని గుంటూరుకు చెందిన షేక్ మహ్మద్ రఫి ఫిర్యాదు చేశారు. తన తండ్రి మరణం తర్వాత బెనిఫిట్స్‌ను రాజుపాలెం మండలం రెడ్డిగూడెంలో ఉండే మొదటి భార్య తరుపున వారే తీసుకున్నారని చెప్పాడు. దీనిపై పెద్దల సమక్షంలో చర్చించగా తన తల్లికి రూ.12 లక్షలు ఇస్తామని అంగీకరించినా ఇవ్వకుండా మోసం చేశారని చెప్పాడు.

స్పందనకు 139 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్, డిఆర్ఒ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పరిష్కరించిన అర్జీలు రీఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జరిగిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమంలో జెసి రాజకుమారి, డిప్యూటీ కలెక్టర్లు లలిత, భాస్కర నాయుడు, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 139 మంది అర్జీదారులు స్పందనలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ డాక్టర్ జి.శ్రీనివాస రెడ్డి, డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, డిఇఒ శైలజ, డిఎస్ఒ పద్మశ్రీ, డిపిఒ కేశవరెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ సుమయాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాలివ్వాలి

పెదనందిపాడులోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో రైతులకు వ్యవసాయ రుణాలు ఇప్పించాలని సుభిక్ష సోషల్ సర్వీసు సొసైటీ ప్రతినిధి కె.సీతారామయ్య స్పందనలో అర్జీ అందచేశారు.గుంటూరు జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు వారు కాకుమాను బ్రాంచిలో పెదనందిపాడు, కాకుమాను, రేటూరు గ్రామాల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో సుమారు 10వేల మందికిపైగా రైతులు గత కొన్ని సంవత్సరాలుగా రుణాలు తీసుకొని, సకాలంలో చెల్లిస్తున్నారన్నారు. అయితే గతేడాది మార్చిలో కొద్ది మంది చేసిన మోసాల వల్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో పనిచేసే సిబ్బందిని సస్పెండ్ చేశారని, ఆతర్వాత ఉన్నతాధికారుల విచారణలో సిబ్బంది తప్పు లేదని వారిపై సస్పెన్షన్ రద్దు చేశారన్నారు.అయితే దీని వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. అప్పటి నుండి వ్యవసాయ రుణాలు ఇంత వరకూ ఇవ్వలేదన్నారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్‌లో కురిసిన అధిక వర్షాల వల్ల పంటలు అన్నీ మునిగిపోయాయని, తిరిగి పైర్లు వేసుకోవటానికి, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయటానికి డబ్బులు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రుణాలు తిరిగి చెల్లించిన రైతులందరికీ తిరిగి రుణాలు ఇప్పించాలని కోరారు.

జిఎంసి స్పందనకు 21 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందన కార్యక్రమంలో అందే ఫిర్యాదులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించి, ఫిర్యాదుదారులకు తెలియచేయాలని అదనపు కమిషనర్ పి.రోజా సచివాలయ కార్యదర్శులు, విభాగాధికారులకు స్పష్టం చేశారు.సోమవారం కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ జిఎంసి కాన్ఫరెన్స్ హాల్‌లో స్పందన, సచివాలయ కార్యదర్శులతో జూమ్ ద్వారా ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ తొలుత సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి సేవకు అందే అర్జీలు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రతి రోజు



అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్

మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన నిర్వహించాలన్నారు. స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 2, రెవెన్యూ విభాగం 3, ఉపా సెల్ 1 , మొత్తం 21 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, సి.ఎం.ఓ.హెచ్. డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తోట

రావెలకు ఢిల్లీలో పార్టీ బాధ్యతలు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

నూతనంగా ఆవిర్భవించిన బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా గుంటూరుకు చెందిన తోట చంద్రశేఖర్ సోమవారం నియమితులయ్యారు గుంటూరు చెందిన మరో మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, టిఆర్ఎస్ పార్టీ వ్యవహారాలని పర్యవేక్షించే బాధ్యతను అప్పగించారు. ఈ మేరకు ఈ మేరకు బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు తోట చంద్రశేఖరు ట్రావెల్ కిషోర్ బాబు సోమవారం హైదరాబాదులో కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో చేరారు అనంతరం వేరు కేసీఆర్ తో



తోటా చంద్రశేఖర్, రావెల కిషోర్‌బాబు

కొద్దిసేపు ఏకాంతంగా సమావేశమయ్యారు ఈ సమావేశం అనంతరం వీరికి పార్టీ బాధ్యతలను అప్పగించారు. ప్రజారాజ్యం వైసిపి జనసేన నుంచి మూడుసార్లు ఎన్నికల్లో పోటీ చేసిన తోట చంద్రశేఖర్ మోడీ సార్లు ఓటమి పాలయ్యారు నూతనంగా ఏర్పాటు అయిన బిఆర్ఎస్ లో ఆయన తన రాజకీయ ప్రాధాన్యతను చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

అలాగే మాజీ మంత్రి రావుల కిషోర్ బాబు కూడా 2014లో టిడిపి నుంచి పత్తిపాడు ఎమ్మెల్యేగా గెలుపొందారు.అనంతరం మంత్రి పదవి పొందారు. మూడేళ్ల తర్వాత 2017 లో మంత్రి పదవి నుంచి తప్పించడంతో అసంతప్తితో టీడీపీ నుంచి 2018 లో బయటకు వచ్చారు. 2019లో ప్రతిపాడు నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రతిపాడు లో ఓటుపోయిన తర్వాత కొద్ది రోజులకు భారతీయ జనతా పార్టీలో చేరారు. రెండున్నర ఏళ్ల పాటు బీజేపీలో కొనసాగి ఆ తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా ఆయన బిఆర్ఎస్ పార్టీలో చేరి ఢిల్లీ వ్యవహారాలను పెట్టే బాధ్యతలను పొందారు.

'మన' అకాడమీ ప్రారంభం



పుస్తకాలను అందజేస్తున్న లెనిన్‌బాబు

ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లి సెంటర్ వంశీ అకాడమీ ఎదురుగా మన అకాడమీని (నమ్మకమైన దూరవిద్యా కేంద్రం) సోమవారం పలువురు ప్రముఖులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మన అకాడమీ డైరెక్టర్ ఈసం లెనిన్‌బాబు (ఎంసిఎ, ఎంటెక్) మాట్లాడుతూ చదువును మళ్లీ కొనసాగిద్దాం... బంగారు భవిష్యత్తును నిర్మించుకుందాం అనే నినాదంతో విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని మన అకాడమీ కల్పిస్తుందని చెప్పారు. ప్రతిభ గల విద్యార్థులు ఎపి ఓఎస్ఎస్, ఎంఐఒఎస్ (తెలుగు, ఇంగ్లీషు మీడియం) ద్వారా ఒకే సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. 15 సంవత్సరాలు పైబడి ఏవయసు వారైనా దీనికి అర్హులేనని చెప్పారు. అన్ని రకాల ఉద్యోగాలకు, పైచదువులు చదవడానికి ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే ఒకే సంవత్సరంలో ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి పూర్తి చేసుకునే అవకాశం మన అకాడమీ కల్పిస్తుందని తెలిపారు. ఇందుకు పదో తరగతి రెగ్యులర్, దూరవిద్యలో ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. ఎటువంటి విద్యార్హత లేకపోయినా 18 సంవత్సరాలు పైబడిన వారు ఎంట్రన్స్ పరీక్ష ద్వారా ఆంధ్రా యూనివర్సిటీ, నాగార్జున యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. వీటి ద్వారా గ్రామ వాలంటీర్లు, ఆశా వర్కర్లు, డ్రైవింగ్ లైసెన్స్, అంగన్‌వాడీ, అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు అర్హత సాధించవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 9985758408, 9090590179, 9848231431 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా కోచింగ్ తీసుకునే విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు ఎం.రవి, జొన్నా శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరుగ శ్రీనివాసరావు, వేముల దుర్గారావు, ఈసం వెంకటేశ్వరరావు, సిహెచ్.సుందరరావు, ఎస్ఎ పీరూసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య ఓస్వాల్డో గెర్వాసికి సత్కారం



ఓస్వాల్డో గెర్వాసిని సత్కరిస్తున్న వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఇటలీలోని పెరూజియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో పలు పరిశోధనలు చేసి ఎన్నో ఆవిష్కరణలు కనిపెట్టిన ఆచార్యులు డాక్టర్ ఓస్వాల్డ్ గెర్వాసి సోమవారం కెఎల్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. కెఎల్‌యులో ఏడురోజుల పాటు సిఎస్ఇ విద్యార్థులకు నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ తరగతుల్లో పలు అంశాలను ఓస్వాల్డో గెర్వాసి వివరించారని కెఎల్ విశ్వవిద్యాలయం ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ పైన సుదీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ ఓస్వాల్డ్ గెర్వాసి పెరూజియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేశారని, ప్రస్తుతం ఇటలీలోని పెరూజియా విశ్వవిద్యాలయంలో పరిశోధనా అధ్యాపకులుగా పనిచేస్తున్నారని అన్నారు. కంప్యూటర్ సైన్స్‌లోని పరిశోధనా అవకాశాలపైన పరిశోధనా అధ్యాపకులతో చర్చించి పలు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న వారం రోజుల పాటు హైదరాబాదులోని కెఎల్‌యు క్యాంపస్‌లో కూడా సిఎస్ఇ విద్యార్థులకు విద్యాబోధన చేయనున్నట్లు కిషోర్ బాబు తెలిపారు. అనంతరం విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ లు డాక్టర్ ఓస్వాల్డ్ గెర్వాసిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెఎల్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్.జి.పార్థసారధివర్మ, ప్రో.వైస్ చాన్సలర్ డాక్టర్. ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఎం.హెచ్.ఎస్ డీన్, డాక్టర్ ఎం.కిషోర్‌బాబు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనాలి



ప్రజాశక్తి-తాడేపల్లి

రైతులు నుంచి నేరుగా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. సోమవారం రాజధానిలో భాగమైన ఉండవల్లిలో కల్లాల మీద ఉన్న వరి ధాన్యాన్ని స్థానికులు, రైతులతో కలిసి రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించమంటున్నారని, ఖర్చులు మొత్తం తామే భరించాలని అధికారులు చెబుతున్నారని నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. వీటితో పాటు సంచులు, హమాలీల ఖర్చు కూడా రైతులే భరించాలని సివిల్ సప్లై అధికారులు చెప్పారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ధర కన్నా రూ.200 నష్టానికి ధాన్యం బస్తా అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు చెప్పారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన దానికి రాష్ట్రంలో జరుగుతున్న దానికి చాలా తేడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు పండించిన ప్రతీ గింజ కొంటామని చెప్పిన ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఆ విధంగా పని జరగడంలేదని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు మొక్కుబడి కేంద్రాలుగా మారాయని విమర్శించారు. దగ్గరలో ఉన్న రైస్‌మిల్లుకు రైతులు తమ ధాన్యాన్ని తరలించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ట్రాన్స్‌పోర్టు, హమాలీ ఛార్జీలు, సంచుల ఖర్చులు ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాజధాని రైతు సంఘం నాయకులు ఈశ్వరరెడ్డి, టి.భక్తిరెడ్డి, వీరాస్వామి పాల్గొన్నారు.



ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరించిన మేయర్

ప్రజాశక్తి - గుంటూరు : ప్రజాశక్తి 2023 కేలండర్‌ను నగర మేయర్ కావలి శివనాగ మనోహర్ నాయుడు తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిత్యం ప్రజల పక్షాన పని చేస్తున్న ప్రజాశక్తి పత్రికను మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి సిటీ ఇన్‌ఛార్జి కె.సుధీర్, స్టాఫ్ రిపోర్టర్ ఎవిడి శర్మ పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కేలెండర్‌ను మంగళగిరి విద్యాశాఖ అధికారి జి సత్యనారాయణ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై, విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ కషి ఎంతో విలువైనదన్నారు. క్యాలెండర్ సమాజంలో ఉన్నటువంటి ఉన్నతమైన భావాలకు అద్దం పట్టేలా కనిపిస్తోందని, ఎస్ఎఫ్ఐ కి సహకరించడం అంటే సమాజ హితం కోరే ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తున్నట్టు చెప్పారు. క్యాలెండర్ ఆవిష్కరించిన వారిలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పటాన్ మున్న, నాయకులు అష్రాఫ్ పాల్గొన్నారు.

'జగనన్న బడుగు వికాసం'తో ఉపాధి

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న బడుగు వికాసం' కార్యక్రమం ద్వారా ఆర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి రంగాలలో అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్టు కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 14న తొలిసారిగా నిర్వహించిన నవో దయం కార్యక్రమం ద్వారా నకిరేకల్ మండలానికి చెందిన రమావత్ నరేష్ నాయక్ డ్రైవర్ గా పని చేస్తూ తన జీవన విధానంలో మార్పు కోసం కారు కోసం దరఖాస్తు చేసుకున్నారని జిల్లా నవోదయం నోడల్ అధికారి సంజీవరావు, కలెక్టర్‌కు వివరించారు. వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం ద్వారా దరఖాస్తు చేసుకున్న నరేష్ నాయక్ నకిరేకల్ మండల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకర్లతో సమావేశమై తమ దరఖాస్తు పత్రాలను అందజేశారన్నారు. నరేష్ నాయక్ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, జగనన్న బడుగు వికాసం ద్వారా 45 శాతం సబ్సిడీ (రూ.6 లక్షల) విడుదలకు సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. మొత్తం బొలెరో వాహనం ధర రూ.13.16 లక్షలు ఉండగా, లబ్ధిదారుని వాటా సుమారుగా 2 లక్షలు బ్యాంకులో జమ చేసి తద్వారా వాహనాన్ని కొనుగోలు చేసినట్లు నవోదయం నోడల్ అధికారి వివరించారు. నూతనంగా తీసుకువచ్చిన కారును కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడును, నవోదయం నోడల్ అధికారిని, బ్యాంకర్లను ఆయన అభినందించారు.

కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పి. వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ బాలు నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఓబుల్ నాయుడు పాల్గొన్నారు



లబ్ధిదారుడికి నూతన వాహనం తాళాలు అందజేస్తున్న కలెక్టర్



పెంచిన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-నాదెండ్ల

పెంచిన పింఛన్లను మంత్రి విడుదల రజిని సోమవారం పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ప్రజాశక్తి - మాచర్ల


మాచర్ల పట్టణ పరిధిలో అర్హులైన 174 మంది పేదలకు వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్లను మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కమిషనర్ ఇవి రమణబాబులు పంపిణి చేశారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అర్హులకు పెంచిన పింఛన్లను అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జి. కోటిరెడ్డి, సిహెచ్ బాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ చైర్మన్

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధి మునుగోడు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు జూపూడి, నూతన గుంట వారిపాలెం, అత్తలూరు, మునుగోడులోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని, నోట్ బుక్ కరెక్షన్స్, వర్క్ బుక్స్, టీచింగ్ డైరీలు, లెసన్ ప్లాన్లు పరిశీలించారు. అభ్యసనలో టిఎల్‌ఎంను కచ్చితంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులను కోరారు.



అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవడం తగదు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక 9వ వార్డులో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రతి ఇంటికి తిరుగుతూ, అర్హులకు అందిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో తాను అభివృద్ధి చేస్తుంటే అడ్డు కునేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల ప్రసంగాలకు ప్రజలను తరలిస్తూ వారి ప్రాణాలు పోవడానికి కారకలవుతున్నారని విమర్శించారు. కౌన్సిలర్ రెడ్డి నాగ పద్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

ప్రజాశక్తి- నూజెండ్ల

మండలంలోని ఉప్పలపాడులో బాలయోగి గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం మొత్తం మీద దాదాపు 3,000 మంది విద్యార్థులకు ఈ ట్యాబ్‌లు అందించనున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అందించే అవ కాశాలను, సంక్షేమ పథకాలను వినియోగించుకొని ప్రతి పేద విద్యార్థి ఉన్నత స్థాయి విద్యను అభ్యసించాలని, మంచి ఉద్యోగాలను పొందాలని అన్నారు.

చీకటీగలపాలెం మోడల్ స్కూల్‌లో

ప్రజాశక్తి-వినుకొండ

మండలంలోని చీకటీగలపాలెం మోడల్ స్కూల్ లో సోమవారం 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహనరెడ్డి ఏటా విద్యారంగానికి బడ్జెట్‌లో రూ.వేల కోట్లు కేటాయిస్తున్నారని అన్నారు.

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య

ప్రజాశక్తి - రెంటచింతల

ప్రతి పేద విద్యార్థికి కార్పోరేట్ విద్యా అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అందులోనే భాగంగా ఎనిమిదో తరగతి నుంచి సాంకేతిక విద్యను అందుబాటులోకి తేవడానికి ట్యాబులను అందజేస్తున్నట్లు ఎంపిపి దాసరి చౌడేశ్వరి అన్నారు. స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల, వై ఆర్ ఎస్ హైస్కూల్లో సోమవారం సుమారు 145 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. తహశీల్దార్ కె.పుల్లారావు, సర్పంచ్ పి. పుష్పవతి రామయ్య, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు

విద్యార్థుల అభ్యున్నతికి ట్యాబ్‌లు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురి సౌత్ లోని ఆర్ సిఎం స్కూల్‌లో ట్యాబ్‌లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు శేరెడ్డి గోపిరెడ్డి హాజరయ్యారు. అలాగే, స్థానిక పి.టి.జి పాఠశాలలో మండల వైసిపి నాయకులు బూడిద శ్రీను, జడ్పిటిసి మల్లు స్వామి ఆధ్వర్యంలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, పిటిజి ప్రిన్సిపాల్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ముప్పాళ్ల మండలంలో మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు పర్యటన

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు మండలంలో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా మాదలలో టిడిపి నాయకులు రావిపాటి మోహనరావు భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన తొండపికి చెందిన కోంద్రు కోటి లింగం మాస్టర్ భార్య వీరమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అలాగే, దమ్మాలపాడుకు చెందిన సీనియర్ పాత్రికేయులు బుర్లా శ్రీనివాసరావు మాతృమూర్తి బుర్లా భూలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి ఇంటికి వెళ్లిన ఆంజనేయులు ఆమె చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల రహదారి ప్రమాదంలో మృతి చెందిన కుందురువారి పాలెంకు చెందిన మేడా కోటేశ్వరరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆర్థిక చేయూత అందజేశారు. ముప్పాళ్లలో ఊహించని అనారోగ్య సమస్యతో,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పఠాన్ సుల్తాన్ ఖాన్, పఠాన్ మస్తాన్ వలిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గోళ్ళపాడులో ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి దాసరి యల్లమందయ్యను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇదే గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, చిరు వ్యాపారి కర్పూరపు రాధాకృష్ణకు ఆర్థికసాయం అందజేశారు.గోళ్ళపాడుకు చెందిన దాసరి పాములయ్య కుమారుడు దాసరి తరుణ్ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న ఆంజనేయులు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం నిపుణులైన వైద్యుల సలహాలు,సూచనలు తీసుకోవాలని సూచించారు. పార్టీ మీకు తోడుగా ఉంటుందని చెప్పారు. ఇటీవల మోకాలు సర్జరీ చేయించుకున్న నార్నెపాడుకు చెందిన టిడిపి సీనియర్ నేత, సీనియర్ కాంట్రాక్టర్ వేమూరి సాంబయ్య ఇంటికి వెళ్లి ఆత్మీయంగాపలుకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

ప్రజాశక్తి-అమరావతి

స్థానిక శ్రీ బాల చాముండిక సమేత శ్రీఅమరేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనంలో స్వావి ఎవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మిద్దెరథంపై పల్లకితో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. **మాచర్ల:** పట్టణంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. తెల్లవారుజాము నుండి పట్టణంలోని వివిధ దేవాలయాల వద్ద సందర్శకుల రద్దీ కొనసాగింది. శ్రీదేవి,భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంకు వచ్చిన సందర్శకులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు టస్ట్ బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, ఇఓ సాంబశివరావు తెలిపారు.ఉత్సవ విగ్రహాలతో పట్టణ పురవీధులలో ఊరిగింపు నిర్వహించారు.

శ్మశాన స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మంచికల్లులో నివసిస్తున్న మాదిగ కులస్తులకు శ్మశాన స్థలం కేటాయించాలని కోరారు.మహాజన సోషలిస్టు పార్టీ పల్నాడు జిల్లా నాయకులు గడిపర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో తహశీల్దార్ కె.పుల్లారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు.



నీరు, పారిశుధ్యంపై డ్వాక్రా మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని కొత్తపల్లిలో సోమవారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు అవగాహన సమావేశం జరిగింది. నీరు, పారిశుధ్యం పై అవగాహన కలిగించారు. జలజీవన్ మిషన్ మండల కో-ఆర్డినేటర్ బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు సురక్షితమైన మంచి నీటిని అందించేందుకు కృషి చేస్తోందన్నారు. 2024 కల్లా ప్రతి గ్రామంలో సురక్షిత మైన నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

'జలజీవన్ మిషన్' కింద రూ.1.84 కోట్లు విడుదల

ప్రజాశక్తి - రెంటచింతల

జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి టాప్ కనెక్షన్ ఏర్పాటు చేసే నిమిత్తం రెండు విడతలగా కేంద్ర ప్రభుత్వం 1 కోటి 84 లక్షల రూపాయల విడుదల చేసినట్లు సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య తెలిపారు. సోమవారం పంచాయతి కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభకు కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు సర్పంచ్ మాట్లాడుతూ మొదటి విడతగా రూ.99.86 లక్షలు, రెండో విడతగా రూ.84.50 లక్షలు విడుదలైనట్లు చెప్పారు. ఇంకా మరో రెండు విడతలు నిధులు కూడా మంజూరు చేస్తామని, రెంటచింతల లోనే 5,252 గృహాలుకు కుళాయి కనెక్షన్ ఇస్తా మన్నారు. నూతనంగా మంజూరైన 45 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ ఏరువ ప్రమీల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు

నేడు సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆస్తి అంతస్తు, సామాజిక హోదా, ఏ అధికారం లేని సామాన్యులకు చదువు అనే ఆయుధంను చూపించిన సావిత్రి బాయ్ పూలే 192వ జయంతి మంగళవారం నిర్వహిస్తున్నట్లు శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే చైతన్య సేవా సంఘం అధ్యక్షులు ఉప్పాల భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద జయంతి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



అల్పాహారం పంపిణీలో ఏడుకొండలు తదితరులు

జిజిహెచ్‌లో రోగులకు అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి -తెనాలి

స్థానిక జిల్లా వైద్యశాలలో రోగులకు ఉచితంగా అల్పాహారం అందించారు. స్థానిక వైద్యశాల సమీపంలో క్యాంటీన్ నిర్వహించే కటకం శెట్టి ఏడుకొండలు, మల్లీశ్వరి దంపతులు సోమవారం రోగులకు అల్పాహారం అందించారు. ఏడుకొండలు తండ్రి కటకంశెట్టి వీరయ్య వర్ధంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రతి ఏటా తండ్రి వర్ధంతిని పురస్కరించుకుని సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కె.శ్రీనివా సరావు, ఎన్.సుబ్బ రాజు, రజనీకాంత్, లక్ష్మణుడు, గంగాధర్, గోపి పాల్గొన్నారు.



కోటేశ్వరరావును సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

రంగస్థల కళకారుడు కోటేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి -తెనాలిరూరల్

స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో సోమవారం ఎన్టీఆర్ నటించిన శ్రీ తిరుపతి వేంకటేశ్వరస్వామి కల్యాణం చిత్రాన్ని ప్రదర్శించారు. సత్కారాల పండుగలో భాగంగా పట్టణానికి చెందిన రంగస్థల కళాకారుడు డి. కోటేశ్వరరావును సత్కరించారు. కార్యక్రమంలో కె.రాజా, జె.మహీందర్, వి.కిరణ్, నరసయ్య, రాజేష్, శెట్టి చంద్రబాబు, కె.జాన్‌బాబు, ఎ.ఆది నారాయణ, ఎం.రాఘవరావు, పి.పోతురాజు పాల్గొన్నారు.

ఆర్‌బికెలను పరిశీలించిన తెలంగాణ అధికారుల బృందం



మాట్లాడుతున్న తెలంగాణా అధికారుల బృందం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని వేజెండ్ల రైతు భరోసా కేంద్రంలో సోమవారం తెలంగాణ అధికారుల బృందం సందర్శించింది. తెలంగాణ రాష్ట్ర కమిషనరెట్ నుండి డిడిఏ వేణుగోపాల్, జిల్లా, మండల స్థాయి వ్యవసాయ అధికారులు బృందం రైతు భరోసా కేంద్రం గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంట నమోదు చేసే విధానం, క్రాప్ ఇన్సూరెన్స్ , ఆర్‌బికే అందించే సేవలను గురించి రైతుల యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ అధికారులు మాజీ జెడిఎ విద్యా గౌరీ ,ఎడిఎ అనిత , ఎడిఎ తిరుపతి ఎఒ రాజేష్. పొన్నూరు సహాయ సంచాలకులు సిహెచ్ తిరుమల దేవి, మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాస్ నాయక్ , ఎఈఒ సునీత, వేజెండ్ల విఎఎలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మంగళగిరి ముఖద్వారం వద్ద నేతన్న విగ్రహం

ప్రజాశక్తి- మంగళగిరి

నవ్య నగరం మంగళగిరి ముఖద్వారం వద్ద నేతన్న విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే నగరపాలక సంస్థ అధికారులతో కలిసి నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. నగర పరిధిలోని జాతీయ రహదారి, కొప్పురావుకాలనీ వద్ద తాగునీటి పైపులైను నిర్మాణం పనులను పరిశీలించారు. రోడ్డు క్రాసింగ్ వద్ద పైప్ లైన్ దెబ్బతినకుండా కార్పొరేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గుంటూరు ఛానల్ కాలువ వద్దగల పంప్ హౌస్ వద్ద జరుగుతున్న నిర్మాణం పనులను పరిశీలించారు. ఈనెల చివరి నాటికి పూర్తి చేసి తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని అధికారులకు సూచించారు. ఎన్నారై వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయనున్న ముఖద్వారం, నేతన్న విగ్రహం ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. నేతన్న విగ్రహం చుట్టూ ఉప వృత్తులు విగ్రహాలను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి ఫిబ్రవరి చివరి నాటికి పనులు పూర్తి చేయాలని సూచించారు.

'శవ రాజకీయాల చరిత్ర వైసిపిదే'

ప్రజాశక్తి - తాడికొండ : శవ రాజకీయాలు చేసే చరిత్ర వైసిపిదేనని, చంద్రబాబును శవ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించడం సబబు కాదని, వైసిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని టిడిపి రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్ ధూళి పాళ్ల యేసుబాబు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు. కందుకూరు, గుంటూరులో జరిగిన ఘటనలో చనిపోయిన వారికి నివాళి అర్పించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చంద్రబాబు గురించి ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఉయ్యూరు ఫౌండేషన్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా మాత్రమే హాజరయ్యారని చెప్పారు. టిడిపి నిర్వహించని కార్యక్రమానికి చంద్రబాబును టార్గెట్ చేసి మాట్లాడటం తగదన్నారు. రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు, అనిషా,కె వేణు, ధనేకుల హరిబాబు,ఎన్.పెద్దబ్బాయి, రామారావు, ఎం.రవి, బి.కోటేశ్వరరావు ,ఇ.సాంబశివరావు, ఎ.శివ పాల్గొన్నారు.



హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు



ఏపి ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో తాగు నీరు అందిస్తున్న సభ్యులు



ప్రసాదాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ఆలయాలకు సందర్శకుల తాకిడి

ప్రజాశక్తి- మంగళగిరి

ముక్కోటి ఏకాదశి పండుగను పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉత్తర ద్వారా దర్శనానికి వేల సంఖ్యలో యాత్రికులు తరలివచ్చారు. ఆలయ పూజరాలు యాత్రికులకు శంకు తీర్థం అందించారు. పలు సేవా సంఘాలు యాత్రికులకు ప్రసాదాలు, తాగునీరు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. పోలీసుల బందోబస్తులో యాత్రికులు పండుగను ప్రశాంతంగా జరుపుకున్నారు.

ఉచిత వైద్య శిబిరం

దేవాలయం వద్ద గణపతి నగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పి. అనూష ప్రారంభించారు. శిబిరంలో పలువురు యాత్రికులకు డాక్టర్ అనూష వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపి ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో మంచినీళ్లు పంపిణీ

ఏపి ఎరుకల సేవా సంఘం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తరద్వారా దర్శనంనకు వచ్చిన యాత్రికుల సౌకర్యార్థం ఉచిత మంచినీటి పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు పేరం. ఏడుకొండలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపిఎరుకల సేవాసంఘం మంగళగిరి పట్టణ అధ్యక్ష్యులుపేరం పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్ష్యులు నల్లగొండ వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి దాసరి గోపి, కోశాధికారి కుంభ శేషు, జగన్నాధం, ముత్యాలు, వంశి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో యాత్రికులకు ప్రసాదాల పంపిణీ

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం దేవాలయం వద్ద యాత్రికులకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో టిడిపి నాయకులు ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకిదేవి, పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, తోట పార్థసారథి, అమరా సుబ్బారావు, గుత్తికొండ ధనుంజయరావు, గాదె పిచ్చి రెడ్డి, అబ్దుల్ మజీద్, గోవాడ దుర్గారావు, కె. నాగార్జున, మాజేటి సూర్య వేణుగోపాలకష్ణ శ్రేష్టి, తదితరులు వున్నారు.



భగిరధ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేస్తున్న సిఐ అంకమ్మరావు

భగిరధ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ

ముక్కోటి ఏకాదశి సందర్భంగా భగీరథ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పట్టణ సిఐ అంకమ్మరావు హాజరై ప్రసాదాలు పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, నాయకులు నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, జూట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, గండికోట రాజారావు, అచ్చయ్య, వీర రాఘవులు, దుంపల సోములు తదితరులు పాల్గొన్నారు.



ఈడి వెంకటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న శరణాలయం నిర్వాహకులు

శరణాలయాన్ని సందర్శించిన ఆర్‌టిసి ఈడి

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

చినకాకాని ఫైన్ ఆనంద శరణాలయంలో సోమవారం ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా బాల బాలికల మధ్య వారు నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. అనంతరం గిడుగు దంపతులు బాల బాలికలతో కొద్దిసేపు గడిపి వారిలో ఆనందాన్ని నింపారు. ఈడి మాట్లాడుతూ బాలబాలికలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి దేశం గర్వించే భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. శరణాలయం నిర్వాహకురాలు శ్రీమతి సంధ్యారాణి వెంకటేశ్వరావు దంపతులను సత్కరించి శరణాలయం జ్ఞాపికను బహుకరించారు.



మాట్లాడుతున్న సర్పంచ్ కుంభ త్రివేణి

అభివృద్ధి పనులపై గ్రామసభ

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని మేజర్ పంచాయతీ గ్రామమైన సిరిపురంలో అభివృద్ధి పనులపై గ్రామసభ సోమవారం గ్రామ సచివాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంభ త్రివేణి మాట్లాడుతూ గ్రామంలో రాబోవు సంవత్సరానికి సంబంధించి అంచనాలను తయారు చేసుకోవటం ,జరిగింది అన్నారు,అదే విధంగా 2023 - 24 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ను ఆమోదించుకోవటం, జరిగిందని అన్నారు. అదేవిధంగా పరిపాలన నివేదికలు అన్నిటిని కూడా చదివి అన్ని శాఖల వారు వినిపించామన్నారు. పంచాయతీ కార్యదర్శి బందెల రమేష్,సచివాలయ ఇన్చార్జెస్ కుంభ శివయ్య, అంజయ్య చాంద్బాషా, మాజీ ఎంపిటిసి సభ్యులు జోసఫ్ రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, లైన్ డిపార్ట్మెంట్స్,హెల్త్ డిపార్ట్మెంట్, అంగనవాడి సిబ్బంది,ఆశాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కత్తెర సురేష్ కుమార్

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి- ఫిరంగిపురం

మండలంల్లోని బేతపూడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని తాడికొండ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులకు ఆయన బైజ్యూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను అందజేశారు. అనంతరం నూతన పింఛన్లు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి దాసరి కత్తి రేణమ్మ, ఎంపిపి షేక్ షాహేలా నర్గీస్ సలీం, గ్రామ సర్పంచ్ గంధూళి ఆదంబి, వైసిపి సలహాదారుడు షేక్ మస్తాన్ వలీ, ఎంపిటిసి షేక్ ఖాసీం షహీద్ ,నాయకులు షేక్ చిన్న సుభాని, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు జెడ్పీ ఛైర్‌పర్సన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, వైసిపి తాడికొండ నియోజక వర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి గుంటూరు, విజయవాడ నుండి వచ్చే

విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం : విసి

ప్రజాశక్తి - ఏఎన్‌యు



వర్సిటీ బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న విసి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులకు ప్రయాణ ఆర్థిక భారం, భద్రతల దష్ట్యా నేటి నుండి ఉచితంగా గుంటూరు, విజయవాడ పరిసర ప్రాంతాలలో నుండి వచ్చే వారికి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి తెలిపారు. విద్యార్థులకు నేటి పరిస్థితులలో విశ్వవిద్యాలయానికి వచ్చి చదువుకోడానికి ప్రతిరోజూ వందలాది రూపాయల ఖర్చు అవుతున్నదని నేటి నుండి ఆ సమస్య ఉండదని ప్రతీ విద్యార్థి కూడా ప్రతీ రోజూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం వలన సమయానికి తరగతి గదులకు చేరుకోవడం తద్వారా నాణ్యమైన విద్యా ప్రమాణాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ విద్యార్థీ చదువును నిర్లక్ష్యం చేయకూడదని ప్రతీ విద్యార్థీ ప్రతి రోజూ విశ్వవిద్యాలయానికి వచ్చి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తదనంతరం విశ్వ విద్యాలయ ప్రధాన ద్వారం వద్ద జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి, రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ విశ్వవిద్యాలయ ఇంజినీర్ కుమార్ రాజా విశ్వ విద్యాలయ వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ అశోక్ కుమార్‌కు రీసెర్చ్ ప్రాజెక్ట్

ప్రజాశక్తి - ఏఎన్‌యు



ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ విభాగాధిపతి ఆచార్య వై అశోక్ కుమార్‌కు విశాఖ ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ ద్వారా రూ.8 లక్షల మేజర్ ప్రాజెక్టు మంజూరయ్యింది. ఈ మేరకు మిషన్ డైరెక్టర్ ఈ రవీంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రాజెక్టు అంశం చెంచు జాతి జీవనస్థితిగతులు అధ్యయనం చేయడం అని పేర్కొన్నారు. 1961 లో జరిగిన ఇటువంటి అధ్యయమును మరోసారి చేయాలని మిషన్ నిర్ణయించిన దానిలో భాగంగా సుదీర్ఘ పరిశోధన కొరకు ఈ ప్రాజెక్టు మంజూరు చేశారు. చెంచు జాతిని గుర్తించడం వారి చరిత్ర, కుటుంబం, ఆచార వ్యవహారాలు, అలవాట్లు, వారసత్వం, వేషధారణ, ఆహారం, వారు ధరించే వస్తువులు, వేష భాషలు, ఆర్థిక స్థితిగతులు, మతం, నమ్మకాలు, విశ్వాసాలు, అంతర్గత సంబంధాలు, సామాజిక స్థితి, సంక్షేమం అనే విషయాలను అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్‌ను విసి పి రాజశేఖర్ అభినందించారు.


పెన్షన్లు పంపిణీ చేస్తున్న మేయర్, తదితరులు

పింఛన్లు పంపిణీ చేసిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

సిఎం వైఎస్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పారదర్శకమైన పాలన అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పదకాలను అందిస్తున్నారని, నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 19, 20 వ డివిజన్ల పరిధిలో అర్హులైన 105 మంది లబ్దిదారులకు నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలలో 95 శాతం పైగా నెరవేర్చుట జరిగిందని తెలియచేశారు. 20వ డివిజన్‌లో కొబ్బరితోట ప్రాంత వాసుల త్రాగు నీటి కష్టాలు తీర్చుటానికి త్రాగు నీటిని ట్యాంక్‌ను నిర్మిస్తున్నామని, లో వోల్టేజ్ సమస్య ఉన్న ప్రాంతాలలో, కరెంట్ సమస్యలు తీర్చుటానికి ప్రత్యేకంగా సబ్ స్టేషన్ కూడా త్వరలో నిర్మించనున్నామని తెలియచేశారు. కార్యక్రమంలో డివిజన్ల ప్రెసిడెంట్లు కంతేటి శ్యాం శేఖర్, ఖాజా మొహిద్దీన్, టెంట్ హౌస్ బాబు, బాల రాజు, కవిత, ఫాతిమా, షకీలా తదితరులు పాల్గొన్నారు.

ఆధారం కోల్పోయాం..

కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తొక్కిసలాటలో మృతుల బంధువులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో ఆదివారం జరిగిన చంద్రన్న కానుకల పంపిణీలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబ సభ్యులు, ముఖ్యంగా వారి పిల్లలు తల్లి మృతితో ఆధారం కోల్పోయామని విలపిస్తున్నారు. మృతుల కుటుంబాలన్నీ పేద కుటుంబాలే. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. సోమవారం గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రి కుటుంబ సభ్యుల రోదనలతో మిన్నంటింది. పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు బాధిత కుటుంబ సభ్యుల్ని ఓదార్చే ప్రయత్నం చేశారు. ఇలా జరుగుతుందని అనుకోలేదని, క్షణాల్లోనే అంతా జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


విలపిస్తున్న ఆసియా తల్లి, కుటుంబ సభ్యులు

కూలి పనులు చేస్తూ పిల్లల్ని పెంచింది



గుంటూరు, మారుతీ నగర్‌కు చెందిన ఎస్.కె.బీబీజాన్ (50) మృతితో ఆమె కుటంబంతోపాటు ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. బీబీజాన్‌కు ముగ్గురు పిల్లలున్నారు. బీబీ జాన్‌కు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. భర్త చనిపోయాడు. అప్పటి నుండి మిర్చి తొడాలు, ఇతర కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పెంచి, పోషించింది. ఇంకా చిన్న కుమార్తెకు పెళ్ళి చేయాల్సిన బాధ్యత ఉంది. కుమారుడు కూలి పనులు చేస్తుంటాడు. బీబీజాన్‌తోపాటు, ఆమె తల్లికూడా సభకు వెళ్లింది. అయితే అక్కడున్న జనాలను చూసి, భయంతో వెనుదిరిగి వచ్చింది. కానీ కుమార్తె బీబీజాన్‌మాత్రం ముందుకు వెళ్లి మృత్యువు ఒడిలోకి జారింది.

కుట్టుపని చేస్తూ పిల్లల్ని పెంచింది..

గుంటూరు, నగరంపాలేనికి చెందిన సయ్యద్ ఆసియా(45) మృతితో ఆమె పిల్లలు ఇద్దరూ పెద్ద దిక్కును కోల్పోయారు. పిల్లలకు చిన్న వయస్సు ఉన్నప్పుడే భర్త కుటుంబాన్ని వదిలేశాడు. ఇప్పుడు తల్లికూడా దూరమవటంతో పిల్లలు ఆధారం కోల్పోయారు. భర్త దూరమైనప్పటి నుండి ఆసియా టైలర్ వృత్తి చేస్తూ కుటంబాన్ని పోషిస్తుంది. సొంత ఇల్లు కూడా లేదు.ఆసియాకు ఇద్దరు పిల్లలున్నారు. కుమార్తె వస్త్ర దుకాణంలో పనిచేస్తుంది. కుమారుడు ప్రైవేటు నర్సింగ్ హోంలో పనిచేస్తున్నాడు. కుటుంబం మొత్తం పనిచేస్తే గానీ పూట గడవని పరిస్థితి. ఈ నేపథ్యంలో సభలో ఇచ్చే సరుకులతో కుటుంబాన్ని కొన్ని రోజులైనా పోషించుకోవచ్చని, ఆసియా ఆమె తల్లి రహమతున్నీసా కలిసి సభకు వెళ్లారు. అక్కడ తొక్కిసలాటలో తనపై కూడా మహిళల 50 మంది వరకూ పడ్డారని, అయితే పోలీసులు వెంటనే వారిని లాగటంతో తాను ప్రాణాలతో బయట పడ్డానని, కానీ తన కుమార్తె అడుగున ఉండటంతో ప్రాణాలు దక్కలేదని చెబుతూ ఆసియా తల్లి చెబుతూ కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది. ఆకుటుంబాన్ని ఓదార్చుటం ఎవరి తరం కావట్లేదు.

ఇలా జరుగుతుందని అనుకోలేదు..

సాధారణంగా సభకు వెళ్లారులే.. కొద్దిసేపట్లో వస్తారులే అనుకుంటున్నాం..ఇలా జరుగుతుందని అనుకోలేదని గుంటూరు ఏటి అగ్రహారానికి చెందిన గోపిదేశి రమాదేవి(50) కుమారులు వాపోయారు. రమాదేవికి ఇద్దరు కుమారులు. భర్త రాధాకృష్ణ కూలి పనులు చేస్తూ ఉంటాడు. కుమారులు చంద్రశేఖర్, నాగరాజు ఇద్దరూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు.రమాదేవి ఇంట్లోనే ఉంటూ వచ్చే కొద్దిపాటి కూలి డబ్బులతో కుటుంబాన్ని నడిపిస్తుంది. సభలో ఇచ్చే సరుకులు కుటుంబానికి ఎంతో కొంత ఉపయోగ పడతాయని భావించి వెళ్లింది. కానీ ఇంతలోనే ఇలా జరుగుతుందని అనుకోలేదని కుమారులు విలపిస్తున్నారు.



మీడియాతో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి గాదె వెంకటరెడ్డి

వైసిపి కోసం పొలాలను అమ్ముకున్నాం..

రూ.కోట్లు ఖర్చు చేసిన తాము ఇప్పుడు నిరాదరణకు గురవుతున్నాం..

వైసిపి బెల్లంకొండ జెడ్‌పిటిసి, మాజీ ప్రజాప్రతినిధుల ఆవేదన

జగనన్న ముద్దు.. ఎమ్మెల్యే వద్దు.. అని ఫ్లెక్సీల ఏర్పాటు

ప్రజాశక్తి - బెల్లంకొండ

పార్టీ కోసం 70 ఎకరాల పొలం అమ్ముకోవడమే కాకుండా, ఎన్నికలప్పుడు రూ.లక్షలు, కోట్లు ఖర్చు చేశామని, అయినా తాము నిరాదరణకు గురవుతున్నామని పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు ఆవేదనకు గురయ్యారు. ఈ మేరకు మండల కేంద్రమైన బెల్లంకొండలో జెడ్‌పిటిసి గాదె వెంకటరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి మర్రి అచ్చిరెడ్డి, మాజీ ఎంపిటిసి మర్రి వెంకట్రామిరెడ్డి తదితరులు సోమవారం మీడియా సమక్షంలో తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. జెడ్‌పిటిసి గాదె వెంకటరెడ్డి మాట్లాడుతూ పిచ్చి అభిమానంతో పార్టీలో ఉన్నామని, బంగారం తాకట్టు పెట్టి 'యాత్ర' సినిమాను ప్రదర్శించామని చెప్పారు. వైసిపిని అధికారంలోకి తేవడానికి ఎన్నికలకు ముందు రూ.కోటి ఖర్చు చేశానని, 120 ఎకరాల పొలం ఉంటే అందులో 70 ఎకరాల వరకూ అమ్ముకున్నాని తెలిపారు. అయినా ఈ నాలుగేళ్లలో తన సొంత సమస్యలనే పరిష్కరించలేదని, ఇక తమను గెలిపించిన ప్రజల సమస్యలను ఎలా తీర్చగలమని ప్రశ్నించారు. వీటిపై ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మండలంలోని పాపాయిపాలేనికి చెందిన మాజీ ఎంపిటిసి మర్రి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుండి కొన్ని లక్షలు ఖర్చుచేసి పని చేశామని, అయితే మా కంటే వెనక పార్టీలోకి వచ్చిన వారికి ఎమ్మెల్యే ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తమను చిన్నచూపు చూడడం తగదన్నారు. జగన్ అంటే తమకు ఇష్టమేనని, ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రం వద్దని ఖరాఖండీగా చెప్పారు. ఎంపిపి చెన్నప్పరెడ్డి పద్మ వెంకటేశ్వరరెడ్డిపై ఆరోపణలు గుప్పించారు. ఇదిలా ఉండగా స్థానిక గ్రూపు విభేదాల నేపథ్యంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్న ఈ గ్రూపు 'జగనన్న ముద్దు.. ఎమ్మెల్యే వద్దు..' అంటూ బెల్లంకొండ మండలంలోని పాపాయిపాలెంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

మహిళల మృతి ఘటనపై దర్యాప్తు చేయాలి

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి - తుళ్లూరు

గుంటూరులో చంద్రన్న కానుక పంపిణీ సందర్భంగా ముగ్గురు మహిళలు మృతి చెందిన ఘటనపై విచారణ జరపాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. సోమవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని రాజధాని ప్రాంతం వెంకటపాలెంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాణిక్య వరప్రసాద్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కందుకూరు ఘటనను పరిగణనలోకి తీసుకుని అవసరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ముగ్గురు పేద మహిళలు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కానుకలు పంపిణీ అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసి, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వేలమందిని రప్పించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల తొక్కిసలాట జరిగి మహిళలు ప్రాణాలు పోగొట్టుకున్నారని చెప్పారు. పేదలను కానుకలంటూ ఆశపెట్టి కొత్త సంవత్సరం ప్రారంభంలో టిడిపి నాయకులు నరబలికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఉసురు తగులుతుందని అన్నారు. చీర, చింతపండు, బెల్లం, నాలుగు ఉల్లి గడ్డలను చంద్రన్న కానుక అంటూ పంపిణీ చేశారని విమర్శించారు. మహిళల మృతికి కారణాలపై దర్యాప్తు చేసి బాధ్యులని కఠినంగా శిక్షించాలని అన్నారు. డొక్కా వెంట వైసిపి నాయకులు మాదల మహేంద్ర, వెంగళరెడ్డి, భోగినేని అప్పారావు, కొప్పుల శేషగిరి రావు, గాదె నాగేశ్వరరావు, గంజిమాల రమేష్ ఉన్నారు.

చంద్ర బాబు ప్రచారార్భాటం వల్లే ముగ్గురు పేద మహిళలు చనిపోయారని రాష్ట్ర గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు.సోమవారం తుళ్లూరు లో గ్రంధా లయన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రచార ఆర్భాటాలకు పేద ప్రజల్ని వాడుకొంటున్నారని, గుంటూరు ఘటనకు కారకులైన వారిని,వారితోపాటు చంద్రబాబు పై కూడా చర్యలు తీసుకోవాలి...మరో మారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు .కార్యక్రమంలో వైసిపి నాయకులు నాయుడు నాగేశ్వరరావు, బత్తుల కిషోర్,షేక్ షరీఫ్,తోకల నాగేశ్వరరావు,కె బ్రహ్మ నాయుడు పాల్గొన్నారు.